# 9 నిరంతర, సమగ్ర మూల్యాంకనం - నమూనా ప్రశ్నలు - ప్రశ్న పత్రాలు

©SCERT not to be republished

నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం 2009 మన రాష్ట్రంలో 2010 ఏప్రిల్ మాసం నుండి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరగాలి. ఆర్.టి.ఇ.2009 చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని దైనందిన జీవితంలో వినియోగించే సామర్థ్యాన్ని లేదా అన్వయించే సామర్థ్యాన్ని నిరంతరంగా, సమగ్రంగా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. పిల్లల యొక్క శారీరక, మానసిక శక్తులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది తద్వారా పిల్లలు సర్వతోముఖాభివృద్ధి జరగాలని చట్టం పేర్కొన్నది. ఈ నేపథ్యంలో నిరంతర, సమగ్ర మూల్యాంకనాన్ని అన్ని విషయాలు అనగా పాఠ్య, సహపాఠ్య విషయాల్లో పూర్తిస్థాయిలో అమలుపరచాల్సి ఉంటుంది.

**భావనల అవగాహన**

అ) **నిరంతర మూల్యాంకనం :** పిల్లల అభివృద్ధిని, ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనావేసి అవసరమైన చర్యలు చేపట్టడం ఎప్పుడూ కొనసాగాలి. పిల్లల ప్రగతిని కేవలం పరీక్షల ద్వారానే కాకుండా ఇతర సాధనాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనావేయాల్సి ఉంటుంది. తరగతిలో, తరగతి గది బయట, బోధనాభ్యసన ప్రక్రియల సమయంలో కూడా పిల్లల ప్రగతిని తెల్సుకోవడం మరింత పురోభివృద్ధి సాధించడం అనేది నిరంతరం జరగాలి.

ఆ) **సమగ్ర మూల్యాంకనం :** పిల్లల అభివృద్ధిని అంచనావేయడం కేవలం పాఠ్య విషయాలకే పరిమితం కారాదు. పాఠ్య విషయాలతోపాటు సహ పాఠ్య విషయాలు అనగా కళలు - సాంస్కృతిక విద్య, పని-కంప్యూటర్ విద్య, వ్యాయామ ఆరోగ్య విద్య, విలువల విద్య మొదలగువాటిని కూడా మూల్యాంకనం చేయాలి. ఇలా పిల్లల సర్వతోముఖాభివృద్ధితో సంబంధం ఉన్న పాఠ్య, సహపాఠ్య విషయాల మూల్యాంకనం చోటుచేసుకోవడాన్ని సమగ్ర మూల్యాంకనం అంటారు. పాఠ్య విషయాలలో ఆయా సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాలు / అభ్యసనాఫలితాలు / ఆశించేఫలితాలు / నైపుణ్యాలు మొదలగు వాటిని మూల్యాంకనం చేస్తాం. అట్లే సహపాఠ్య విషయాలలో కూడా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు / నైపుణ్యాలు / ఆశించిన ఫలితాలు / అభ్యసనా ఫలితాలను కూడా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఐతే సహపాఠ్య విషయాలను ప్రత్యేకంగా బోధించి మూల్యాంకనం చేయాల్సి ఉన్నప్పటికీ ఇవి ఆయా సబ్జెక్టులలో కూడా అంతర్లీనంగా ఉంటాయి. కాబట్టి పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు, వైఖరులు, నైపుణ్యాలు, జ్ఞానాత్మక అంశాలను ఇలా అన్నింటినీ కలిపిచేసిన మూల్యాంకనాన్ని సమగ్ర మూల్యాంకనమని భావిస్తారు.

ఇ) **నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు – మూల్యాంకనం రకాలు :** నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలుజరపడానికి ప్రధానంగా మూల్యాంకనాన్ని రెండు విధాలుగ నిర్వహిస్తారు. వాటిలో మొదటిది నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation), రెండవది సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation).

ఈ) **నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation) :** పిల్లలు ఎలా నేర్చుకొంటున్నారు? ఏమి నేర్చుకొంటున్నారు? ఎక్కడ వెనుకబడుతున్నారు? దీన్ని ఎలా సరిదిద్దాలి? అనే అంశాలను ఎప్పటికప్పుడు అంచనావేస్తూ, అవసరమైన చర్యలను చేపట్టి ప్రగతిని సాధించడానికి తోడ్పడేదే నిర్మాణాత్మక మూల్యాంకనం. ఇది నిరంతరం జరుగుతూ ఉంటుంది. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సమయంలో, తదనంతరం, పిల్లలూ తోటి వారితో కల్సి పనిచేస్తున్నప్పుడు, కృత్యాలు / ప్రాజెక్టులు / అన్వేషణలు వంటి కార్యకలాపాలలో పాల్గొంటున్నప్పుడు నిర్మాణాత్మక మూల్యాంకనం చోటుచేసుకొంటుంది. ప్రధానంగా ఇది నేర్చుకోడానికి తోడ్పడేది. (Evaluation for learning) అనగా పరీక్షించడానికి లేదా అంచనావేయడానికి పరిమితంకాకుండా, తదుపరి అభివృద్ధికి లేదా ప్రగతికి తోడ్పడుతుంది.

**సాధనాలు :–** నిర్మాణాత్మక మూల్యాంకనం అనేది కేవలం పరీక్షలకే పరిమితం కాదు. ఇతర ప్రత్యామ్నాయ సాధనాలపై ఆధారపడుతుంది. నిర్మాణాత్మక మూల్యాంకనం స్వభావరీత్యా నిరంతరం జరుగుతుంటుంది కాబట్టి కింది సాధనాలను నిర్మాణాత్మక మూల్యాంకనంలో వినియోగిస్తారు.

సాధనాలు :–

i) **పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (Participation & reflections)**

ii) **పిల్లలు రాసిన అంశాలు (నోటుబుక్కులు, అసైన్‌మెంట్లు మొదలగునవి) (Children Written Works)**

iii) **లఘు పరీక్ష (Slip Test)**

iv) **ప్రాజెక్టు పనులు (Project Works)**

**నిర్మాణాత్మక మూల్యాకనం నిర్వహణ :**

నిర్మాణాత్మక మూల్యాకనంలో భాగంగా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అంచనావేస్తున్నప్పటికీ, వారి ప్రగతిని మాత్రం ఒక విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు మాత్రమే నమోదుచేస్తాం. అది **జూలై, సెప్టెంబర్, డిసెంబర్, ఫిబ్రవరి మాసాల్లో** నమోదుచేయాలి. ఇంతకు ముందు తెల్పిన సాధనాల ప్రకారం వివరాలు నమోదుచేయాలి. నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని **50 మార్కులకు** నిర్వహిస్తారు. వాటి వివరాలు :

| క్ర.సం | అంశం | కేటాయించిన మార్కులు | ఆధారాలు |
|---|---|---|---|
| 1. | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | 10 మార్కులు | ఉపాధ్యాయుడి డైరీ, తోటి పిల్లల ప్రతిస్పందనలు |
| 2. | పిల్లలు రాసిన అంశాలు | 10 మార్కులు | నోటుబుక్కులు, అసైనుమెంట్లు, పోర్టుఫోలియోలు |
| 3. | లఘుపరీక్ష (స్లిప్‌టెస్టు) | 20 మార్కులు | పిల్లలు రాసిన జవాబు పత్రాలు / జవాబులు రాసిన నోటుబుక్కు |
| 4. | ప్రాజెక్టుపనులు | 10 మార్కులు | ప్రాజెక్టుపని నివేదికలు |
| 5. | మొత్తం | **50 మార్కులు** | – |

© SCERT not to be republished

✦ **పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు :** పిల్లలు వినడం, విన్నదాన్ని అర్థం చేసుకోవడం, చదివిన దాన్ని అర్థం చేసుకోవడం, తమ ఆలోచనలను వ్యక్తం చేయడం, ప్రశ్నించడం వంటివి చేయడానికి మాట్లాడాల్సి ఉంటుంది. పిల్లలు వివిధ రకాలైన కృత్యాలలో, బోధనాభ్యస ప్రక్రియల్లో పాల్గొనాల్సి ఉంటుంది. తమ తోటి వారితో, సామగ్రితో, ఉపాధ్యాయులతో ప్రతిచర్యలు జరపాల్సి ఉంటుంది. పిల్లలను ప్రశ్నిస్తున్నప్పుడు, పిల్లలే ప్రశ్నిస్తున్నప్పుడు, జట్టు పనుల్లో పాల్గొంటున్నప్పుడు, ప్రాజెక్టు పనుల్లో పాల్గొనేటప్పుడు పిల్లల భాగస్వామ్యాన్ని పరిశీలించడం ద్వారా వారి భాషాస్థాయిని అంచనావేయవచ్చు. ప్రధానంగా భాషలో విన్నదాని గురించి, తెల్సినదాని గురించి, చదివిన దాని గురించి ప్రశ్నించినప్పుడు వారి ప్రతిస్పందనల ద్వారా అవగాహన స్థాయిని అంచనావేయవచ్చు. ఇది నిరంతరం రోజువారీగా జరిగే ప్రక్రియలు. ఆయా సందర్భాలలో ప్రతిస్పందన ద్వారా పిల్లలు వినడం, మాట్లాడడం, ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం వంటి సామర్థ్యాలను తెలుసుకోవచ్చు. ఇందుకోసం ఉపాధ్యాయులు తమ పరిశీలనలపై ఆధారపడాలి. పిల్లల యొక్క భాగస్వామ్యం తీరుతెన్నుల గురించి, ప్రతిస్పందనాశక్తి గురించి తమ పరిశీనలను ఉపాధ్యాయులు తమ డైరీలో నమోదుచేసుకోవడం ద్వారా వారి స్థాయిని మూల్యాంకనం చేయవచ్చు.

✦ **పిల్లలు రాసిన అంశాలు :** భాషాసామర్థ్యాలలో రాయడం ఒక ముఖ్యమైన సామర్థ్యం. ప్రాథమికంగా పిల్లలు తప్పుల్లేకుండా రాయడం, అందంగా రాయడంతో మొదలైన ఈ సామర్థ్యం క్రమేణా సొంతంగా రాయడం, క్రమపద్ధతిలో రాయడం, విశ్లేషణాత్మకంగా రాయడం, నివేదికలు రాయడం, అభిప్రాయాలు రాయడం, విమర్శనాత్మకంగా రాయడం, సృజనాత్మకంగా రాయడం వంటి సామర్థ్యాల స్థాయికి చేరుతుంది. 'రాయడం' లో సామర్థ్యం రాస్తూ ఉంటేనే వృద్ధి చెందుతుంది. ఇందుకోసం కేవలం పరీక్షలప్పుడు రాసే జవాబు పత్రాలపైననే ఆధారపడడం ద్వారా పిల్లల రాసే సామర్థ్యాన్ని పూర్తిగా అంచనావేయలేం. ఇది నిరంతరం జరగాలి. ఇందుకోసం పిల్లలు ప్రతి రోజూ ఏదో ఒకదాన్ని గురించి ఎంతో కొంత రాయాల్సి ఉంటుంది.

పిల్లల నోటుబుక్కులు, ప్రాజెక్టుపని నివేదికలు, సేకరించిన అంశాలు, పిల్లలు రాసే కవితలు, కథలు, గేయాలు, అసైన్‌మెంట్లు వంటివన్నీ కూడా పిల్లల రాత పనులకు నిదర్శనాలు. వీటిని పిల్లలు రాసే విధానాన్ని నిరంతరం అంచనావేయాల్సి ఉంటుంది. పిల్లలు రాసిన అంశాలతో పోర్టుఫోలియోలు తయారుచేయడం, పుస్తకసంకలనాలు తయారుచేయడం ద్వారా తరగతిలో భద్రపరచవచ్చు. వీటి ఆధారంగా పిల్లలు రాసే సామర్థ్యాన్ని అంచనావేయవచ్చు. ఈ ప్రగతిని నమోదుచేయవచ్చు.

✦ **లఘు పరీక్ష (స్లిప్ టెస్టు) :** ఇది సాధారణంగా నిర్వహించే రాతపరీక్షకాదు. దీన్ని నిర్వహించడానికి నిర్దిష్ట సమయం కానీ, ముందస్తు ప్రణాళికగానీ, పిల్లలకు ముందే తెలపాల్సిన అవసరంకానీ ఉండదు. అప్పటికప్పుడు పిల్లల స్థాయిని అంచనావేయడానికి నిర్వహించేపని. చదివింది అర్థంచేసుకోవడం గురించి లేదా సొంతంగా సొంతమాటల్లో రాయడం గురించి లేదా పదజాల వినియోగం గురించి లేదా వ్యాకరణాంశాల గురించి లేదా సృజనాత్మకత గురించి లేదా ప్రశంస గురించి .... ఇలా ఏ సామర్థ్యం గురించైనా కావచ్చు, పిల్లల సామర్థ్యాన్ని అప్పటికప్పుడు పరీక్షించడానికి ఉద్దేశించినది లఘుపరీక్ష. ఒక పాఠం పూర్తయిన తర్వాతకూడా నిర్వహించుకోవచ్చు. ఐతే సి.సి.ఇ. పేరుతో చీటికి మాటికి పరీక్షించి పిల్లలను మరింత ఒత్తిడికి లేదా ఆందోళనకు గురిచేయరాదు. సాధారణంగా ఇచ్చే ఇంటిపని లాగానే పీరియడ్‌లో అప్పటికప్పుడు నిర్వహించుకోవచ్చు.

✦ **ప్రాజెక్టుపనులు :** భాషానైపుణ్యాలు అనగా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం గురించి అందరికీ తెల్సు. ఐతే భాషా బోధన వీటి సాధనకే పరిమితం కాకుండా సృజనాత్మకత, కల్పనాశక్తి, ప్రశంసా పూర్వకమైన వైఖరి నిర్మాణం, మానవ సంబంధాల మెరుగుదల, మానసికోల్లాసం వంటి సాధనకు కూడా తోడ్పడాలి. తరగతి గదుల్లో భాషా నైపుణ్యాల సాధనకు అభ్యాసం కల్పించినా, సందర్భోచితంగా వీటిని వినియోగించే సమర్థత, కల్పనచేయడం, ఆలోచించడం, నిర్ణయాలు గైకొనడం, వాటికి కట్టుబడడం, నివేదికలు రాయడం, వాటిని చక్కగా ఎదుటివారికి వివరించగల్గడం వంటి అనేక సామర్థ్యాలు సాధింపబడడానికి భాషలో కూడా ప్రాజెక్టుపనులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఎ.పి.ఎస్.సి.ఎఫ్. 2011 పేర్కొన్నట్లు అభ్యసనం పాఠ్యపుస్తక పరిధి దాటాలి. అదనపు పఠన సామగ్రిని పిల్లలు చదవాలి. పిల్లల్లో భాషాభిమానం, భాషాభిరుచి పెరగాలి. పఠనాశక్తి పెరిగి స్వతంత్ర్య పాఠకులుగా ఎదగాలి. ఇందుకోసం అనేక కృత్యాలు, సామర్థ్యాల సమాహారమైన ప్రాజెక్టుపనులను నిర్వహించాలి. నూతన భాషా వాచకాలలో ప్రతి పాఠంలో ఒక ప్రాజెక్టుపనిని ఇచ్చారు. వీటిని పిల్లలతో చేయించాలి. నివేదికలు రాయించాలి. ఈ నివేదికలను పోర్టుఫోలియోల రూపంలో భద్రపరచాలి. వీటి ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనావేసి నమోదుచేయాలి.

ఉ) **సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation) :** నిర్దిష్ట కాలపరిమితికి నిర్ధారించిన అంశాల ఆధారంగా ఆశించిన భాషా సామర్థ్యాలను ఎంతమంది పిల్లలు సాధించగల్గుతున్నారు? లేదా ఒక విద్యార్థి ఎంతమేరకు సామర్థ్యాలను

పొందాడో తెల్సుకోడానికి దోహదపడేది సంగ్రహణాత్మక మూల్యాంకనం. సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని సాధారణంగా రాతపరీక్షల ద్వారా, మౌఖిక పరీక్షల ద్వారా నిర్వహిస్తారు. ఒక విద్యా సంవత్సరంలో దీన్ని రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. **మొదటిది అక్టోబర్ మాసంలో, రెండవది మార్చి లేదా ఏప్రిల్ మాసంలో** నిర్వహించాలి.

## సంగ్రహణాత్మక మూల్యాంకనంలో వేటిని మూల్యాంకనం చేయాలి?

భాషాబోధన యొక్క లక్ష్యం భాషా సామర్థ్యాలను సాధింపచేయడమే! అందుకే నూతన పాఠ్యపుస్తకాలను రూపొందించేటపుడు సాధించాల్సిన సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకొన్నారు. విద్యాసంవత్సరం పూర్తయ్యేనాటికి ఏఏ సామర్థ్యంలో ఎంతవరకు వేటిని సాధించాలో పాఠ్యపుస్తకాలలో వివరాలు పొందుపరచారు. వీటికి అనుగుణంగా పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠం చివర **'ఇవి చేయండి'** పేరుతో అభ్యాసాలను పొందు పర్చారు. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో ఏ ఏ భాషా సామర్థ్యాలను మూల్యాంకనం చేయాలో తెల్సుకొందాం.

### 1. వినడం, ఆలోచించి మాట్లాడడం

పిల్లలు గేయాలు, పాటలు, కథలు, సంభాషణ అన్ని అర్థంచేసుకోవాలి. విన్న అంశాన్ని / సారాంశాన్ని క్రమ పద్ధతిలో సొంతమాటల్లో చెప్పగలగాలి. పిల్లలు తాము విన్న వాటి గురించి అభిప్రాయాలు చెప్పగలగడం, సమర్థిస్తూ లేదా విభేదిస్తూ మాట్లాడాలి. కారణాలు చెప్పగలగాలి. చిన్న చిన్న ప్రసంగాలు ఇవ్వగలగాలి. చర్చించడం, వాదించడం, వివరించడం, వ్యాఖ్యానించడం మొదలగునవన్నీ మాట్లాడడానికి ప్రతి రూపాలు. ఈ సామర్థ్యాన్ని పిల్లలు పొందాలి.

### 2. ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం.

వివిధ ప్రక్రియలు అనగా కథలు, గేయాలు, పాటలు, వార్తలు, సంభాషణలు వంటివి చదివి అర్థం చేసుకోవాలి. దీని ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయడం, విషయాలను క్రమపద్ధతిలో పట్టికలో రాయడం, చదివిన అంశం ఆధారంగా ప్రశ్నలురాయడం, తప్పొప్పులు గుర్తించడం, పాత్రలు, స్వభావాల పట్టికతయారు చేయడం వంటివి చేయగలగాలి. ఉన్నత స్థాయిలో పరిచిత అంశాలతోపాటు అపరిచత పద్యం, గద్యం, వ్యాసం ..... వంటివి చదివి అర్థంచేసుకోగలగాలి. విశ్లేషించగలగాలి. కీలకాంశాలు గుర్తించగలగాలి.

### 3. ఆలోచించి రాయడం / స్వీయరచన : –

పిల్లలు తమకుతెల్సిన, విన్న చూసిన, చదివిన అంశాల గురించి సొంతంగా ఒకటి, రెండు పేరాలు రాయగల్గాలి. అభిప్రాయలను, ఆలోచనలను రాయగలగాలి. సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాయగలగాలి. సొంతమాటల్లో వివరిస్తూ రాయడం, వ్యాసరూపంలో రాయగలగడం జరగాలి.

### 4. పదజాలం :–

పాఠంలోని పదాలకు అర్థాలు గ్రహించగల్గాలి. వాటితో వాక్యాలు రాయగల్గాలి. వీటిని సందర్భోచితంగా వినియోగించగల్గాలి. నానార్థాలు, పర్యాయపదాలు, వ్యుత్పత్తి అర్థాలు, ప్రకృతి – వికృతి పదాలు, వచనాలు జాతీయాలు మొదలగు వాటిని సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవాలి. వినియోగించగలగాలి.

### 5. సృజనాత్మకత :–

కథలు, కవితలు, గేయాలు పొడిగించగలగడం, సొంతంగా రాయగలగలడం, పోస్టరు, కరపత్రం, గ్రీటింగ్‌కార్డులు, నినాదాలు, సూక్తులు, సంభాషణలు రాయగలగాలి. కథలు, చిత్రాల ఆధారంగా సంభాషణలు రాసి అభినయించగలగాలి. వర్ణనలు, ప్రసంగ పాఠాలు, సంపాదకీయం, పీఠిక, సమీక్ష, ఆత్మకథ, యాత్రావర్ణన వంటివి రాయగలగాలి.

### 6. ప్రశంస :–

ఇతరులు అనగా బాలికలు, ఇతర మతాలు, వర్గాలు, వికలాంగులు మొదలగువారిలోని గొప్పతనాన్ని గుర్తించి ప్రశంసించగలగాలి. ఇతరుల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించగల్గాలి. పిల్లలో ఇతరులను అభినందించేవైఖరి పెంపొందాలి. తెలుగుభాషపై అభిమానాన్ని ప్రదర్శించడం, ప్రశంసించడం, కవుల రచనాశైలిని ప్రశంసించడం వంటివి చేయగలగాలి.

© SCERT not to be republished

## 7. భాషను గురించి తెల్సుకోవడం :-

కాలాలు, క్రియలు, క్రియల్లో భేదాలు, సంధులు, సమాసాలు, అలంకారాలు, వాక్యనిర్మాణరకాలు మొదలగువాటిని చేసుకోవాలి. వాటిని వివరించగలగాలి.

### సంగ్రహణాత్మక మూల్యాంకనం, ప్రశ్నపత్రం రూపొందించడానికి సూచనలు

- సంగ్రహణాత్మక పరీక్షకోసం ఉపాధ్యాయుడే ప్రశ్నపత్రం తయారుచేసుకోవాలి.
- పూర్తయిన పాఠాల ఆధారంగా ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి. అక్టోబర్ వరకు పూర్తయిన పాఠాల ఆధారంగా మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం ప్రశ్నపత్రంలో ప్రశ్నలు ఉండాలి.
- రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం ప్రశ్నపత్రంలో మొదటి టర్మ్ అనగా అక్టోబర్ వరకు నేర్చుకొన్న వాటిలో 30% ప్రశ్నలు ఉండాలి.
- బట్టీపట్టి రాయడానికి, జ్ఞాపకం ఉంచుకొని రాయడానికి బదులు సొంతంగా ఆలోచించి రాసేలా ప్రశ్నలు ఉండాలి.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని దైనందిన జీవితంలో అన్వయించి జవాబులు రాసేలా ప్రశ్నలు ఉండాలి.
- రెండున్నర గంటల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నపత్రం తయారు చేసుకోవాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం 100 మార్కులకు ఉంటుంది.
- సామర్థ్యాల వారీగా కేటాయించిన భారత్వం ప్రకారం రాతపరీక్షకు ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.
- మౌఖిక పరీక్షకు కేటాయించిన మార్కులను మినహాయించి భారత్వపట్టిక ప్రకారం రాత పరీక్షకు ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.
- మౌఖిక పరీక్షకు 10 మార్కులు, రాత పరీక్షకు 90 మార్కులు ఉంటాయి.
- వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస వంటి సామర్థ్యాలలో పిల్లలస్థాయిని మౌఖిక పరీక్షద్వారా అంచనావేయాలి. లేదా నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation) లోని పిల్లలస్థాయిని పరిగణనలోకి తీసుకొని నమోదుచేయాలి.
- ఒక సామర్థ్యానికి సంబంధించిన ప్రశ్నలన్నిటినీ ప్రశ్నపత్రంలో ఒకే దగ్గర ఇవ్వాలి.
- ప్రాజెక్టు పనులను ప్రశ్నపత్రంలో ఇవ్వరాదు.

### 6 నుండి 8 తరగతులు - సామర్థ్యాలవారీగా భారత్వం - ప్రశ్నల రకం, స్వభావం

| సామర్థ్యం | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| 1. చదవడం | 20 | 4 రకాలు | 1. అపరిచిత గద్యం / పద్యం ఇచ్చి 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. (5 మార్కులు)<br>2. పరిచిత గద్యం / పద్యం ఇచ్చి 5 ప్రశ్నలు తయారు చేయించాలి. (5 మార్కులు)<br>3. పరిచిత పద్యం /గేయం ఇచ్చి అవగాహనను పరీక్షించాలి. 5 లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి, భావం / సారాంశం రాయమనాలి. (10 మార్కులు) |
| 2. రాయడం (స్వీయరచన) | 30 | 2 రకాలు | ఇందులో 2 విభాగాలు ఉండాలి.<br>1. 2 వ్యాసరూప ప్రశ్నలు 2 × 10 = 20 మార్కులు.<br>2. 5 లఘురూప ప్రశ్నలు 5 × 2 = 10 మార్కులు. |

© SCERT not to be republished

| సామర్థ్యం | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| | | | * పిల్లలు బట్టీపట్టి రాయడానికి బదులు సొంతంగా రాసే విధంగా ప్రశ్నలు ఇవ్వాలి. |
| 3. సృజనాత్మకత | 20 | పిల్లలు అభ్యాసం పొందిన వ్యవహార రూపాలు | ఇందులో 3 ప్రశ్నలు ఇవ్వాలి. విద్యార్థులు 2 ప్రశ్నలకు జవాబు రాయాలి. 2 × 10 = 20 మార్కులు.<br>* పిల్లలు అభ్యాసం పొందిన వ్యవహార రూపాలను ఇవ్వాలి. బట్టీపట్టి రాయకుండా ఆలోచించి రాసేలా ఇవ్వాలి. |
| 4. పదజాలం / భాషాంశాలు | 20 | 2 రకాలు | * పదజాలానికి సంబంధించి 2 విభాగాల ప్రశ్నలు ఇవ్వాలి.<br>* భాషాంశానికి సంబంధించి 2 విభాగాల ప్రశ్నలు ఇవ్వాలి.<br>* ఇవి లక్ష్యాత్మక ప్రశ్నలు ఉండాలి. |

**9వ తరగతి సామర్థ్యాలవారీగా భారత్వం - ప్రశ్నల రకం, స్వభావం**

| సామర్థ్యం | మార్కులు | ప్రశ్నలు - రకం | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|
| 1. అవగాహన - ప్రతిస్పందన (చదవడం, అర్థంచేసుకోవడం) | 20 | 3 రకాలు | 1. అపరిచిత గద్యం / పద్యం ఇచ్చి 5 ప్రశ్నలు ఇవ్వాలి. (5 మార్కులు)<br>2. పరిచిత గద్యం / పద్యం ఇచ్చి 5 ప్రశ్నలు తయారు చేయించాలి. (5 మార్కులు)<br>3. పాఠ్యపుస్తకంలోని చుక్క (*) గుర్తు గల పద్యాలలో ఒకటి ఇచ్చి ప్రతి పదార్థం రాయించాలి. (10 మార్కులు). |
| 2. వ్యక్తీకరణ సృజనాత్మకత (స్వీయరచన, సృజనాత్మకత) | 50 | 3 రకాలు | 1. వ్యాసరూప ప్రశ్నలు 4 ఇవ్వాలి. 2 ప్రశ్నలకు జవాబు రాయించాలి. 2 × 10 = 20 మార్కులు.<br>2. లఘురూప ప్రశ్నలు 6 ఇవ్వాలి. 5 ప్రశ్నలకు జవాబు రాయించాలి. 5 × 2 = 10 మార్కులు.<br>3. సృజానాత్మకత ప్రశ్నలు. 3 ఇవ్వాలి. 2 ప్రశ్నలకు జవాబు రాయించాలి. (ఇవి వివిధ వ్యవహార రూపాలలో రాసేటట్లుగా ఉండాలి). 2 × 10 = 20 మార్కులు.<br>* వ్యక్తీకరణ - సృజనాత్మకత సామర్థ్యాలలో ఇచ్చే ప్రశ్నలు పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలలోనివి కాకుండా పాఠానికనుగుణంగా విద్యార్థులు సొంతంగా రాసే విధంగా ప్రశ్నలు ఇవ్వాలి. |

© SCERT not to be republished

| | | | |
|---|---|---|---|
| 3. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణాంశాలు) | 20 | 2 రకాలు | 1. పదజాలానికి సంబంధించి 2 విభాగాలలో లక్ష్యాత్మక ప్రశ్నలు ఉండాలి. ఒక్కొక్క విభాగంలో 5 మార్కులు 2 విభాగాలు కలిపి 10 మార్కులు ఉంటాయి.<br>2. భాషాంశాలకు సంబంధించి 2 విభాగాలలో లక్ష్యాత్మక ప్రశ్నలు ఉండాలి. ఒక్కొక్క విభాగానికి 5 మార్కులు చొప్పున 2 విభాగాలకు 2 × 5 = 10 మార్కులు. |

♦ **ప్రశ్నల స్వభావం:**

**I. చదవడం :**

- పిల్లలు చదివిన దాన్ని అర్థం చేసుకోవాలి. ఇందుకోసం పరిచిత, అపరిచిత గద్య పద్య అంశాలను పరీక్షలో ఇవ్వాలి.
- వీటిని చదివి శీర్షిక పేరు పెట్టడం, ప్రశ్నలకు జవాబులు రాయడం, ప్రశ్నలు తయారుచేయడం, కీలక పదాలు గుర్తించడం, సారాంశం రాయడం, భావం రాయడం, బహుళైచ్ఛిక ప్రశ్నలు, చదివిన అంశం ఆధారంగా తప్పొప్పులు గుర్తించడం, సవరించి రాయడం, సంక్షిప్తంగా రాయడం వంటి మొదలగు ప్రశ్నలను ఇవ్వాలి.
- ఇచ్చిన అంశం ఆధారంగా అడిగే ప్రశ్నలు లక్ష్యాత్మకంగా ఉండాలి.

**II. రాయడం :**

- రాయడం అంటే సొంతంగా, ఆలోచనలను, భావాలను రాయగలగడం. కాబట్టి బహుళ సమాధానాలు వచ్చేలా సమాధానాలు ఉండాలి. (Open ended Questions).
- ప్రశపత్రంలో ఇందుకోసం రెండు రకాల ప్రశ్నలు ఇవ్వాలి.
- మొదటి రకం ప్రశ్నలు వ్యాస రూప సమాధానాలు రాయాలి. అనగా 10, 12 వాక్యాల్లో సమాధానాలు రాయగలగాలి. అనగా 2, 3 పేరాలు రాయగలగాలి.
- భావం, సారాంశం, అభిప్రాయాలు, ఇష్టాఇష్టాలు, స్వభావం, వివరించి రాయడం మొదలగు ప్రశ్నలను ఈ విభాగంలో అడగాలి. పాఠంలోని ప్రశ్నలను ఉన్నదున్నట్టుగా ఇవ్వకుండా మార్చి ఆలోచించి రాసేలా ఇవ్వాలి.
- రెండవ విభాగంలో లఘు సమాధానాలు రాసేలా ప్రశ్నలుండాలి. అనగా రెండు మూడు వాక్యాల్లో జవాబులు రాసేలా ప్రశ్నలుండాలి. ఇవి కూడా ఆలోచించి రాసేలా ఉండాలి.

**III. సృజనాత్మకత :**

- పాఠ్యపుస్తకంలో పాఠాలలో సృజనాత్మకత గురించి అభ్యాసాలున్నాయి. వీటిని పిల్లలు తరగతి గదుల్లో అభ్యాసం చేస్తారు. వీటి ఆధారంగా సొంతంగా రాయడం అభ్యసిస్తారు. అయితే వీటినే ఉన్నదున్నట్లుగా ప్రశ్నలుగా ఇచ్చినప్పుడు పిల్లలు బట్టీపట్టిరాయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి పిల్లలు అభ్యాసం పొందిన వ్యవహార రూపాలను మార్చి పరీక్షలో ప్రశ్నలుగా ఇవ్వాలి.
- కరపత్రాలు రాయడం, నినాదాలు రాయడం, సన్నివేశం ఆధారంగా సంభాషణలు రాయడం, పోస్టరు తయారుచేయడం, లేఖలు రాయడం, ప్రతిలేఖలు రాయడం, పత్రికలకు వ్యాసాలు రాయడం, ప్రసంగ వ్యాసాలు రాయడం మొదలగునవి పరీక్షా సమయంలో రాయగలిగేవాటిని ప్రశ్నలుగా ఇవ్వాలి.

©SCERT not to be republished

**IV. పదజాలం / భాషాంశాలు :**

- పదజాలంలో ఇచ్చే అంశాలు అన్వయించి రాసేలా ఉండాలి.
- వాక్యాల రూపంలో ఇచ్చి అర్థాలు రాయమనడం, వ్యతిరేకపదాలు రాయమనడం, వచనాలు మార్చి రాయమనడం, ఇవ్వవచ్చు.
- భాషాంశాలకు సంబంధించినవి లక్ష్యాత్మక ప్రశ్నల రూపంలో ఉండాలి.

## 8వ తరగతి – రాత పరీక్షకు సంబంధించి సామర్థ్యాల వారీగా కొన్ని నమూనా ప్రశ్నలు

### I. చదవడం

**1 కింది పద్యాన్ని చదివి దాని కింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

జ్ఞానుల చరితము వీనుల
నానుచు సత్పురుష గోష్ఠి ననఘుంబనుచున్
బూనుము ధర్మపథంబును
దా నెరిగిన యంత మరువ దగదు కుమారా!

ప్రశ్నలు:–

అ) ఎవరి చరిత్రలను వినాలి?

ఆ) పాపములు నశింపజేసేది ఏది?

ఇ) దేనిని మరువకూడదు?

ఈ) ఈ పద్యంలోని మకుటం ఏది?

ఉ) దీనికి ఒక శీర్షిక పెట్టండి.

**2. కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అపరచిత గద్యం – ప్రశ్నలు –

జనపదం అంటే పల్లెటూరు జనపదాలలో ఉండేవారు జానపదులు. జానపదులు పాడే పాటలు లేక గేయాలను జానపద గేయాలంటారు. వీటిని ఆంగ్లంలో ఫోక్ సాంగ్స్ అని, ఉత్తర భారతదేశంలో లోక్‌గీత్ అంటారు. జానపద సాహిత్యం సమష్టి సంపద. శిష్ట సాహిత్యం లాగా కాకుండ జానపద సాహిత్యం పలువురి చేతిలో పెరిగింది. ఇది దాని మొదటి లక్షణం. గేయరచనాకాలం స్పష్టంగా ఉండకపోవడం మరో లక్షణం.

ప్రశ్నలు:–

అ) జానపద సాహిత్యం మొదటి లక్షణం ఏమిటి?

ఆ) జానపదులు అంటే ఎవరు?

ఇ) ఆంగ్లంలో జానపద గేయాల్ని ఏమంటారు?

ఈ) జానపద సాహిత్యం ఎవరి సంపద?

ఉ) జానపద సాహిత్యం మరో లక్షణం ఏమిటి?

© SCERT not to be republished

**3. కింది పేరా చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి.**

రైతు దేశానికి వెన్నెముక వంటివాడు. వ్యవసాయం ఒకప్పుడు స్వయం ఆధారితంగా ఉండేది. ఇంట్లో ఉన్న గొడ్డూ గోదా రైతుకు కావలసిన ఎరువును అందించేవి. సేంద్రియ ఎరువులతో పంటలు పండేవి. ఆహార ధాన్యాలు ఆరోగ్యాన్ని ఇచ్చేవి రసాయనిక ఎరువులు రాగానే పరిస్థితులు మారిపోయాయి. వాటిలోని విషపదార్థాలు ఆహారధాన్యాలు, ఆకుకూరలు మొదలైన వాటిలోకి ఇంకి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. రసాయనిక ఎరువులు వాడడంవల్ల భూసారం క్షీణించిపోతుంది.

ప్రశ్నలు:-

అ)

ఆ)

ఇ)

ఈ)

ఉ)

**4. కింది పద్యాన్ని చదవండి. భావం రాయండి.**

చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
తిండి జీర్ణమైన నిండు బలము
చెఱుపు గూర్చు జీర్ణముల్ గాకున్న
విశ్వహిత చరిత్ర వినరమిత్ర

**5. కింది పద్యాన్ని చదవండి. ప్రశ్నలు రాయండి.**

చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణ సంయుతులెవ్వరు మెచ్చరెచ్చటం
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు ని
పొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

**6. కింది పద్యాన్ని చదవండి. భావం రాయండి.**

తన చూపంబుధి మీద జూచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చితో
క నభో వీథికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టాదిగ్ర
క్కున నక్కొండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘిచుచోన్

## II. రాయడం (స్వీయరచన) (1వ రకం ప్రశ్నలు)

**(అ) వ్యాసరూప ప్రశ్నలు:**

1. ప్రాచీన చారిత్రక కట్టడాలను కాపాడడం మన బాధ్యత. ఎందుకు? రాయండి.
2. భారతదేశం గూర్చి కవి ఏమని ప్రతిజ్ఞ చేయమన్నాడు? ఎందుకు చేయాలి?
3. త్రికూట పర్వతం మీద హనుమంతుడు దిగిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడో సొంతమాటల్లో రాయండి.
4. "గ్రామాలు స్వయం సమృద్ధికాలు" - ఎలాగో మీ మాటల్లో రాయండి.
5. వ్యష్టి కుటుంబాలవల్ల వృద్ధులు పడుతున్న ఇబ్బందులు ఏవి? వారిని ఆదుకోవాలంటే ఏమి చేయాలి?

© SCERT not to be republished

**(ఆ) లఘురూప ప్రశ్నలు: (2వ రకం ప్రశ్నలు)**

1. షట్చక్రవర్తులు ఎవరు?
2. పురాణేతిహాసాలు అంటే ఏమిటి? వాటిలో ఏముంది?
3. పెళ్లిళ్లు ఆడంబరంగా జరుపుట సమంజసమేనా? ఎందుకు? కారణాలు తెల్పండి.
4. మనిషికి చదువే నిజమైన అలంకారం. సమర్థిస్తూ సొంతమాటల్లో మీ అభిప్రాయం రాయండి.
5. మీ అమ్మకు కలిగిన బాధను నువ్వు ఎప్పుడైనా తీర్చావా? ఎలా తీర్చావో రాయండి.

## III. సృజనాత్మకత (నమూనా ప్రశ్నలు)

1. మన సంస్కృతిలో వస్తున్న మార్పులపై ఒక వ్యాసం రాయండి.
2. కలుషితమైపోతున్న చెరువు / కాలువ / నది బాధను ఆత్మకథగా రాయండి.
3. వరకట్నం అమానుషం. దానిని నిర్మూలించాలి. ప్రజలలో మార్పురావాలని ఒక వచన కవిత / గేయం రాయండి.
4. తల్లిదండ్రుల సేవలో తరించిన వారిని గూర్చి మీకు తెలిసిన ఒక కథను రాయండి.
5. హరిశ్చంద్రుని గుణగణాలను గూర్చి వశిష్టుడు, ఇంద్రుడు మధ్య సంభాషణను ఊహించి రాయండి.

## IV. పదజాలం (నమూనా ప్రశ్నలు)

**(అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1. హనుమంతుడు పారావారం దాటాడు.
2. పౌర్ణమినాటి రాత్రి చంద్రిక చల్లగా ఉంది.
3. వర్షం పడేటప్పుడు మధ్యమధ్యలో నభములో మెరుపులు మెరుస్తున్నాయి.
4. నేను బాగా చదివాను. పరీక్షలంటే నాకు ఫికరు లేదు.
5. రైతు హలం చేతబట్టి పొలం దున్నాడు.

**(ఆ) నానార్థాలు, వ్యుత్పత్తి అర్థం, పర్యాయ పదాలు.**

1. రాజు క్షమతో, క్షమను కాపాడుకోవాలి.
   క్షమ – నానార్థాలు రాయండి.
2. వేటగాడు చెట్టుమీద వాలిన ఖగమును చూసి, ఖగముతో కొట్టాడు.
   ఖగము – నానార్థాలు రాయండి.
3. దేవతలు అమృతం తాగడంవల్ల మరణం లేనివారైనారు.
   వ్యుత్పత్త్యర్థం రాయండి.
4. కంఠీరవం మృగాలకు రాజు లేదా అపారమైన తీరంగలది. ఈ వ్యుత్పత్తికి పదాన్ని రాయండి.
   వ్యుత్పత్త్యర్థం రాయండి.
5. స్వాతంత్ర్య దినోత్సవంనాడు పతాకం ఎగురవేసాము. ఆ కేతనం చూడగానే దేశభక్తి పొంగింది. మన జాతి గొప్పతనం తెలిపే ఆధ్వజమును ఎప్పుడూ గౌరవించాలి.
   ఇందులో జెండా అనే అర్థం పదాలు ఏమేమి ఉన్నాయో రాయండి.

(లేదా)

© SCERT not to be republished

- స్వాతంత్ర్య దినోత్సవంనాడు <u>పతాకం</u> ఎగురవేసాం.

  పర్యాయపదాలు వాడి ఒక వాక్యం రాయండి.

6. <u>వారిజ గర్భుడు</u> అందరి తలరాత రాస్తాడు.

   పర్యాయపదాలు –

7. నాకు ఎంతో <u>సంతోషం</u>గా ఉంది. ఈ సంతకం ఎల్లకాలం ఉండాలని కోరుకుంటున్నాను.

   ఇందలి ప్రకృతి – వికృతులను గుర్తించి రాయండి.

8. హరిశ్చంద్రుడు ఎప్పుడూ అబద్ధమాడలేదు. <u>నిక్కమే</u> పలికేవాడు.

   ప్రకృతి రాయండి –

9. ఇంటిల్లిపాది –

10. పెద్ద మలుపు –

**V. భాషాంశాలు (నమూనా ప్రశ్నలు)**

**1. నేను ప్రతిరోజు దైవారాధన చేస్తాను.**

ఇందలి సంధి పదాన్ని గుర్తించి సంధి కార్యం రాయండి.

(లేదా)

దైవారాధన, సంధికార్యం రాయండి.

(ఇలా పాఠ్యపుస్తకంలో ఇచ్చిన ఏ సంధులైనా ఇవ్వవచ్చు.)

**2. రామబాణం తిరుగులేనిది.**

- సమాస పదం గుర్తించి విగ్రహవాక్యం రాసి అది ఏ సమాసమో రాయండి.

  (లేదా)

- షష్ఠీ తత్పురుష సమాసానికి ఉదాహరణ తెల్పండి.

  (లేదా)

  రాముని యొక్క బాణం

- సమాసం చేయండి. ఏ సమాసమో తెల్పండి.

పై మూడు రకాలలో ఏదో ఒక రకమైన ప్రశ్న సమాసానికి సంబంధించి అడగాలి.

**3. కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా రాయండి.**

రవి ఇంటికి వచ్చాడు. రవి అన్నం తిన్నాడు.

**4. కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా రాయండి.** (లేదా)

రైలు వచ్చింది. చుట్టాలు రాలేదు.

**5. కింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా రాయండి.**

ప్రజలచేత శాంతి కోరబడుతున్నది.

(లేదా)

**కింది కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా రాయండి.**

వాల్మీకి రామాయణాన్ని రచించాడు.

© SCERT not to be republished

ఇవే కాకుండా పాఠ్యపుస్తకంలో చెప్పబడిన వాక్యభేదాలను అంటే క్త్వార్థం, శత్రర్థం, చేదర్థకం, మొదలగు వాటిని గూర్చి కూడా అడుగవచ్చు. పేరాలో కర్తరి కర్మణీ వాక్యాలనిచ్చి వాటిని గుర్తించమని కూడా అడగవచ్చు.

**6. కింది పద్య పాదానికి గురు లఘు విభజన ఉంది. అది సరిచేసి గణాలను గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.**

I I I I U I U I I IUU I I U I U U U U U

చదువ ది యెంత గల్గిన రసజ్ఞ త యించు క చాల కున్న నా

**7. కింది వాక్యంలో / పద్యపాదంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.**

మందార మకరంద మాధుర్యమున దేలు మధుపంబుతోవునే మదనములకు.

**8. కింది అలంకార లక్షణం రాయండి.**

ఉపమ–

(పాఠ్యపుస్తకంలో చెప్పబడిన ఏ అలంకారమైనా అడుగవచ్చు)

**9. కింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణవిభజన చేయుము.**

తనకు ఫలంబు లేదని మొదందలపోయదు కీర్తి, గోరునా

**10. కింది పద్య లక్షణాలు రాయండి.**

ఉత్పలమాల –

© SCERT not to be republished

*మూల్యాంకనం – సంస్కరణలు*

*అభ్యసన మాపనం బోధనాభ్యసన ప్రక్రియలకు అంత్యకార్యక్రమం కాదు. అభ్యసన లోపాలను, దీనికి సంబంధించిన ఇతర సూచికలను గుర్తించి పరిహరించగల కృత్యం. ఇది సమగ్రంగా ఉండాలి. పిల్లలు సరైన మార్గంలో ఉన్నారో లేదో తెలుసుకునేందుకు ఉపాధ్యాయులకు ఉపకరించాలి. జ్ఞానం నైపుణ్యాలు, వైఖరులు, విశ్లేషణా సామర్థ్యాలు, నైతికత మొదలైనవి నిరంతరంగా, సమగ్రంగా మూల్యాంకనం చేయబడాలి. ఇందుకోసం కేవలం రాతపరీక్షలకే పరిమితం కాకుండా ఇతర సాధనాలతో కూడి ఉండాలి. పిల్లల జ్ఞాపక శక్తిని పరీక్షించడానికి పరిమితం కాకుండా ఉన్నతస్థాయి ఆలోచనా నైపుణ్యాలను, విశ్లేషణాశక్తిని, విమర్శనాత్మక ఆలోచనాధోరణిని మొదలగునవి మూల్యాంకనం చేయబడి తదుపరి అభివృద్ధికి దోహదపడాలి.*

*– ఆం.ప్ర. రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం – 2011*

# సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం - తెలుగు

విద్యార్థి పేరు : ______________________ తరగతి : 8వ తరగతి

క్రమసంఖ్య : ______________________ మార్కులు : 90

## రాత పరీక్ష

## I. చదవడం

**1. కింది పద్యాన్ని చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** (5 మార్కులు)

రాజు చేతి కత్తి రక్తంబు వర్షించు
సుకవి చేతి కలము సుధలు కురియు
ఆతడేల గలుగు యావత్ప్రపంచంబు
నీతడేల గలుగు ఇహము పరము

ప్రశ్నలు:-

అ) రాజు చేతి కత్తి దేన్ని వర్షిస్తుంది?

ఆ) సుధలు కురిపించేది ఏది?

ఇ) ఇహము పరము ఏలేది ఎవరు?

ఈ) రాజు దేనిని పరిపాలిస్తాడు?

ఉ) ఈ పద్యానికి ఒక శీర్షిక సూచించండి.

**2. కింది పేరా చదవండి. 5 ప్రశ్నలు తయారుచేయండి.** (5 మార్కులు)

సమాజంలో కుటుంబమే అత్యంత కీలకమైంది. ప్రప్రథమ సమూహం పరివారమే. వ్యక్తి సమాజంలో ఒంటరిగా మనజాలడు. కుటుంబంతో తాను మమేకమై జీవించడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు. అందుకే పుట్టుకతోనే మనిషికి కుటుంబంతో విడదీయలేని అనుబంధం ఏర్పడుతుంది. పోషణ, భద్రత కల్పించడం కుటుంబ వ్యవస్థలో మౌలికాంశాలు.

ప్రశ్నలు:-

అ)

ఆ)

ఇ)

ఈ)

ఉ)

**3. కింది పద్యాన్ని చదవండి. భావం రాయండి.** (10 మార్కులు)

ఘోర వికార సన్నిహిత కోపముఖంబులు దీప్తవిద్యుదు
ల్కారుణ దారుణాక్షములునై, నిజదృష్టి విషాగిన నన్యులం
జారగనీక యేర్చుచుఁ బ్రసిద్ధముగా నమృతంబు చుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్

© SCERT not to be republished

## II. రాయడం (స్వీయరచన) (30 మార్కులు)

**(అ) వ్యాసరూప ప్రశ్నలు**

**కింది ప్రశ్నలలో 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (2 × 10 = 20)

1. "గ్రామాలు స్వయం సమృద్ధికాలు" – ఎలాగో మీ మాటల్లో రాయండి.
2. ప్రాచీన చారిత్రక కట్టడాలను కాపాడడం మన బాధ్యత. ఎందుకు? రాయండి.
3. త్రికూట పర్వతంపై హనుమంతుడు దిగిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడో మీ సొంతమాటల్లో రాయండి.
4. "ఇల్లే స్వర్గసీమ" ఎలాగో తెలియజేయండి.

**(ఆ) లఘురూప ప్రశ్నలు**

**కింది ప్రశ్నలలో 5 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (5 × 2 = 10)

1. పురాణేతి హాసాలు అంటే ఏమిటి? వాటిలో ఏముంది?
2. షట్చక్రవర్తులెవరు?
3. పెళ్లిళ్లు ఆడంబరంగా జరుపుట సమంజసమేనా? ఎందుకు? కారణాలు రాయండి.
4. మీ తల్లి బాధను ఎప్పుడైనా తీర్చారా? దాని గూర్చి రాయండి.
5. "మనిషికి చదువే నిజమైన అలంకారం" – సమర్థిస్తూ రాయండి.
6. భారతదేశం గూర్చి కవి ఎందుకు ప్రతిజ్ఞ చేయమన్నాడు?

## III. సృజనాత్మకత (20 మార్కులు)

**(అ) కింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (2 × 10 = 20)

1. కలుషితమైపోతున్న నది / చెరువు / కాలువ బాధను ఆత్మకథగా రాయండి.
2. మన సంస్కృతిలో వస్తున్న మార్పులపై ఒక వ్యాసం రాయండి.
3. వరకట్నం అమానుషం – దీనిపై ఒక గేయం / వచన కవిత రాయండి.

## IV. పదజాలం / భాషాంశాలు (20 మార్కులు)

**(అ) కింది వాక్యాల్లో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.** (5 × 1 = 5)

1. అమావాస్యనాడు అంతా <u>అంధకారం</u> అలుముకొంది.
2. గంగానదిలో స్నానం చేసి <u>పునీతం</u> అయ్యాను.
3. <u>గిరి</u>పై ఆలయం ఉంది.
4. తూర్పున <u>దినకరుడు</u> ఉదయించాడు.
5. చెట్ల నుండి చల్లని <u>పవనం</u> వీస్తుంది.

**(అ) కింది వాటిని తెల్పండి.** (5 × 1 = 5)

1. జ్వరంతో నా <u>శరీరం</u> కాలిపోతుంది. (పర్యాయపదాలతో వాక్యం రాయండి.)
2. తూర్పుదిక్కున ఉదయించే సూర్యుని సాక్షిగా నీవే నాకు <u>దిక్కు</u> (నానార్థాలు రాయండి.)

© SCERT not to be republished

3. నందనుడు - వ్యుత్పత్త్యర్థం రాయండి.
4. అగ్ని చేత దహించబడింది. (వికృతి రాయండి)
5. ఎగరడానికి పక్కి ప్రయత్నిస్తుంది. (ప్రకృతి రాయండి)

## V. భాషాంశాలు

**(అ) కింది వాటిని తెల్పండి.** (5 × 1 = 5)

1. అత్యుగ్రము - (విడదీసి రాయండి)
2. బుద్ధిచేతహీనుడు - (సమాసం చేయుము)
3. రాము బస్సు ఎక్కాడు. రాము పట్నం వెళ్ళాడు. (సంశ్లిష్ట వాక్యంగా రాయండి)
4. ఆయన రచయితా? ఆయన గాయకుడా? (సంయుక్త వాక్యంగా రాయండి)
5. పోతనచే భాగవతం రచించబడింది. (కర్తరి వాక్యంగా రాయండి)

**(అ) కింది వాటిని తెల్పండి.**

1. కింది వాక్యంలోని అలంకారం గుర్తించి రాయండి. (1 మార్కు)
   - నంద నందన నీకు ప్రణామము.
2. కింది అలంకార లక్షణం రాయండి. (1 మార్కు)
   - రూపకాలంకారం.
3. కింది పద్యపాదానికి గురు లఘువులు గుర్తించి గణవిభజన చేయండి. (1 మార్కు)
   - అయత పక్షతుండహతి నక్కుల శైలములెల్ల నుగ్గుగా.
4. కింది పద్య లక్షణాలు రాయండి. (2 మార్కులు)
   - చంపకమాల

© SCERT not to be republished

# సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం - తెలుగు

విద్యార్థి పేరు : ____________________ తరగతి : 7వ తరగతి

క్రమసంఖ్య : ____________________ మార్కులు : 90

## రాత పరీక్ష

### I. చదవడం

**1) కింది పద్యాన్ని చదవండి. పద్యం ఆధారంగా 5 ప్రశ్నలను తయారుచేయండి. (5 మార్కులు)**

సీ. వేణువులూదుచు వివిధ రూపములతో
గంతులు వైతురు కౌతుకమున,
గురుకంబళాదుల గోవృషంబులుబన్ని
పరవృషభము లని ప్రతిభటింతు
రల్లులు దట్టించి యంగ్రుల గజ్జెలు
మెరయు దన్నుదు రోలి ముమ్మరముగc
బన్నిదంబులు వైచిఫలమంజరులc గూర్చి
వ్రేటులాడుదరు ప్రావీణ్యమొప్ప.

1వ ప్రశ్న ____________________

2వ ప్రశ్న ____________________

3వ ప్రశ్న ____________________

4వ ప్రశ్న ____________________

5వ ప్రశ్న ____________________

**2) కింది పేరాను చదవండి. తప్పు (✗) ఒప్పు (✓) లను గుర్తించండి. (5 మార్కులు)**

శంకరాచార్యులు, మహావీరుడు, బుద్ధుడు, కబీర్, చైతన్యుడు, నామదేవ్ వంటివాళ్ళు భారతదేశంలో కాలినడకన తిరిగారు. వారు కావాలనుకొంటే గుర్రాలమీద తిరగగలిగేవారే. కాని వారంతా వేగంగా నడిచే వాహనాన్ని అభిలషించలేదు. ప్రజల ఆలోచనా ప్రక్రియలో మార్పు తేవాలని వారందరు అనుకోవడమే అందుకు కారణం. పాదయాత్రే తగిన యాత్రా సాధనమని వారు విశ్వసించారు. దేశమంతా కాలినడకన తిరిగారు. అయితే ఈనాటి యుగంలో పాదయాత్రని గురించి యోచించడమే విడ్డూరంగా ఉంటుంది. కాని ప్రశాంతంగా యోచిస్తే అంతకంటే మించిన మంచి సాధనం మరొకటి లేదని చెప్పక తప్పదు.

అ) ప్రజల ఆలోచనా ప్రక్రియలో మార్పుతేవడానికే పాదయాత్రను ఎంచుకున్నారు. ( )

ఆ) పై పేరాలోని అంశాన్ని శంకరాచార్యుడు చెప్పాడు. ( )

ఇ) ఈనాడు పాదయాత్ర గురించి ఆలోచించడం విడ్డూరమేమీ కాదు. ( )

ఈ) ప్రజల మధ్య తిరిగినప్పుడే ఆత్మవిశ్వాసం కలుగుతుంది. ( )

ఉ) మహావీరుడు, బుద్ధుడు, కబీరు, చైతన్యుడు, గుర్రాల మీదనే తిరిగారు. ( )

© SCERT not to be republished

**3) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (10 మార్కులు)**

ఆసియా దేశాల్లో పేదలు తమ రోజువారీ ఆదాయంలో సుమారు 60 శాతం మేరకు ఆహారంపై ఖర్చుచేస్తారు. అందువల్ల ఆహారధరలు పెరిగితే ఆకలి సమస్య తీవ్రం కావడంతోబాటు, తమ పిల్లల విద్య, ఆరోగ్యంపై ఖర్చుచేయగల సామర్థ్యాన్ని కూడా వారు కోల్పోతారు. వాస్తవానికి ఇటీవలి కాలంలో సహస్రాభివృద్ధి లక్ష్యాల్లో ముఖ్యమైన పేదరికాన్ని తగ్గించుకునే దిశగా ఆసియా దేశాలు మంచి ఫలితాలను సాధించాయి. ఇందుకు కారణం ఆర్థిక వృద్ధి రేటును పెంచుకోవడమే. కానీ, ఇటీవల భారీగా పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం ఈ విజయాలను దెబ్బతినే అవకాశం ఉంది.

అ) పై పేరాలో ఏ విషయం గురించి చెప్పబడింది?

ఆ) ఆహార ధరలు పెరిగితే కలిగే నష్టాలు ఏంటి?

ఇ) ఆసియా దేశాలు మంచి ఫలితాలను సాధించడానికి కారణం ఏంటి?

ఈ) పై పేరాలో మీరు ముఖ్యమని భావించిన 3 అంశాలు ఏవి?

ఉ) పై పేరాకు మీరైతే ఏమి శీర్షికను నిర్ణయిస్తారు?

## II. రాయడం

**1) కింది ప్రశ్నలలో ఏదైనా 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (వ్యాసరూప ప్రశ్నలు) (2 × 10 = 20 మార్కులు)**

అ) తెలుగు భాష గొప్పదనం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

ఆ) పేదలకు ఉపకారం చేయడానికి ఏ ఏ దానాలు చేయవచ్చు. మీరైతే ఏం చేస్తారు? ఎలా చేస్తారు?

ఇ) బలరామకృష్ణుల ఆటల గురించి పాఠంలో చదువుకున్నారా? మీరు మీ మిత్రులతో కలిసి ఇష్టపడి ఆడే ఆట ఏది? ఎలా ఆడతారో రాయండి.

ఈ) ఆవు, పులి కథకు 'ఆడినమాట' అనే పేరు సరైనదేనా మీ అభిప్రాయం రాయండి.

**2) కింది లఘుప్రశ్నలలో ఏదైనా 5 ప్రశ్నలకు 3 వాక్యాలలో సమాధానాలు రాయండి. (5 × 2 =10 మార్కులు)**

అ) 'దయ కలిగి ఉండడం' అంటే ఏమిటి? దాని వల్ల మనకు కలిగే ప్రయోజనం ఏంటి?

ఆ) ప్రకృతితో స్నేహం చేయడంవల్ల మీరు ఏమి గ్రహించారు?

ఇ) మిమ్మల్ని 'ప్రకటన' తయారుచేయమంటే దేని గురించి తయారుచేస్తారు? ఏమని చేస్తారు?

ఈ) "ఆడపిల్లలు, మగపిల్లలు అందరూ సమానమే" దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు?

ఉ) 'శిల్పకళ' గురించి మీ సొంత మాటల్లో రాయండి.

ఊ) కరపత్రం తయారుచేయమంటే మీరైతే దేని గురించి తయారుచేస్తారు? అందుకు ఏ ఏ అంశాలు మీకు తెలియాలి?

© SCERT not to be republished

**III. సృజనాత్మకత** **(2 × 10 = 20 మార్కులు)**

**1) కింది వాటిలో ఏదైనా రెండిటి గురించి రాయండి.**

అ) 'ఆడపిల్లల చదువు' గురించి 5 నినాదాలను తయారుచేయండి.

ఆ) ఆవు-పులి కథ ఆధారంగా ఆవు ఏకపాత్రను (ఆత్మకథ) రాయండి.

ఇ) పుస్తకాల గొప్పతనాన్ని తెలుపుతూ ఒక కవిత రాయండి.

**IV. పదజాలం / భాషాంశాలు**

**1) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు సమానార్థాలతో, సొంతవాక్యాలు రాయండి.** **(1 × 5 = 5 మార్కులు)**

అ) సాగర తీరంలో సూర్యోదయం అద్భుతంగా ఉంటుంది.

___

ఆ) శిల్పి అంత బాగా శిల్పాలు చెక్కడం పూర్వజన్మ సుకృతం.

___

ఇ) ఈ ఆట ఆడడం రాజేష్‌కు కొట్టినపిండి.

___

ఈ) కార్యదీక్షుడు ఎన్ని అవరోధాలు ఎదురైనా లెక్కచేయడం.

___

ఉ) మనకు మంచి మార్గం చూపేవాళ్ళే మార్గదర్శకులు.

___

**2) కింది పేరాను చదవండి. సూచించిన విధంగా రాయండి.** **(1 × 5 = 5 మార్కులు)**

ఇసుకవేస్తే రాలనంతగా ప్రజలు గుంపులు గుంపులుగా వస్తున్నారు. కంగారుతో, భయంతో, ఏవేవో అనుమానాలతో గుసగుసలాడుతున్నారు. నిత్యం సహృదయులను, కళాభిమానులను ఆకర్షించే సాహిత్య చర్చలు, కళా ప్రదర్శనలు ఎవర్నీ ఆకర్షించడం లేదు. తమ స్వార్థం కోసం ఆలోచించే మనుషులు మాత్రం గుండెలు బాదుకుంటున్నారు.

అ) పై పేరాలో 'గుంపు' అనే పదానికి నానార్థాలను రాయండి.

___

ఆ) పేరాలో రెండు జాతీయాలు ఉన్నాయి. అవేంటో రాయండి.

___

___

ఇ) 'ప్రతిరోజూ' అనే అర్థం ఇచ్చే పదం పై పేరాలో ఏది ఉంది? దాన్ని ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

___

© SCERT not to be republished

ఈ) పేరాలో స్వార్థం అనే పదానికి వ్యతిరేకార్థక పదంలో తిరిగి వాక్యం రాయండి.

ఉ) గుసగుసలాడుతున్నారు. ఇలా పునరావృత పదాలను ఏవేని రెండింటిని ఉపయోగించి వాక్యాలు రాయండి.

**3) కింది పదాలను విడదీయండి. సంధి పేరు రాయండి. (1 × 5 = 5 మార్కులు)**

అ) 'పట్టపగలు' ________

ఆ) మధువొలికె ________

ఇ) రాజేంద్రుడు ________

ఈ) సమైక్యం ________

ఉ) చిట్టడవి ________

**4) కింది ప్రశ్నలను సూచించిన విధంగా రాయండి. (5 మార్కులు)**

అ) ప్రకృతిలో రంగు రంగుల సీతాకోక చిలుకలు, పచ్చని చెట్లు చూడడం వల్ల మనకు ఆనందం కలుగుతుంది. ఈ వాక్యాలలోని విభక్తి ప్రత్యయాల కింద గీత గీయండి. విభక్తిపేరు రాయండి. (2 మార్కులు)

ఆ) కింది సమాస పదాలకు విగ్రహవాక్యం రాయండి. సమాసం పేరు రాయండి. (2 మార్కులు)

రెండు జడలు ________

కూరగాయలు ________

ఇ) అంత్యానుప్రాస అలంకారానికి ఉదాహరణ రాయండి. (1 మార్కు)

© SCERT not to be republished

# సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం - తెలుగు

విద్యార్థి పేరు : ______________________ తరగతి : 6వ తరగతి

క్రమసంఖ్య : ______________________ మార్కులు : 90

## రాత పరీక్ష

### I. చదవడం

**1. కింది పద్యం చదవండి. పద్యం ఆధారంగా ఇచ్చిన బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (5 మార్కులు)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై, నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలో బడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చు వారికిన్!

(అ) కాలిన ఇనుము మీద నీళ్ళు పడితే ఏమౌతుంది? ( )

(A) గడ్డకట్టును (B) ఆవిరగును (C) మండును

(ఆ) తామరాకు అనే అర్థం ఇచ్చే పదం పద్యంలో ఉంది, ఏమిటది? ( )

(A) నీరము (B) శుక్తి (C) నళినీదళం

(ఇ) ముత్యపు చిప్పలో పడిన నీరు ఎలా మారుతుంది? ( )

(A) ముత్యాలుగా (B) పగడాలుగా (C) వజ్రాలుగా

(ఈ) ఈ పద్యము ఎవరితో చేరవద్దని చెబుతుంది? ( )

(A) నీచులతో (B) ఉత్తములతో (C) అధములతో

(ఉ) ఈ పద్యంలో ఉత్తములను దేనితో పోల్చడం జరిగింది. ( )

(A) తామరాకు (B) ముత్యపుచిప్ప (C) కాలిన ఇనుము

**2. కింది పేరాను చదవండి పేరా ఆధారంగా 5 ప్రశ్నలు తయారుచేయండి.** (5 మార్కులు)

సోమనాద్రి 'పూదూరు'ను రాజధానిగా చేసుకొని ఆ ప్రాంతాన్ని కొంత కాలం పాలించాడు. నేడు గద్వాల పట్టణంగా ప్రసిద్ధికెక్కిన ఆ ప్రదేశమంతా ఆ రోజుల్లో దట్టమైన అరణ్య ప్రాంతంగా ఉండేది. ఒకసారి వేటాడటానికి అటుకేసి వెళ్ళిన సోమనాద్రి ఆ ప్రాంతాన్ని చూసి అది తన రాజధానికి అన్ని విధాలా అనుకూలమైనదిగా ఉంటుందని భావించాడు. వెంటనే అక్కడ కోట నిర్మాణం చేపట్టాడు. అయితే ఆ ప్రదేశానికి సమీపంలోనే ఉన్న 'ఉప్పేదు' కోటను సయ్యద్ దావుద్ మియా పాలిస్తున్నాడు. అతడు గోల్కొండ కోట పాలకుడు నిజాం నవాబు నసీరుద్దీలాకు ఆప్తుడు. దావుద్ మియా సోమనాద్రి కోట నిర్మిస్తున్న స్థలం తన ఏలుబడిలో ఉన్నదని అందువల్ల కోట కట్టడానికి వీలు లేదని అడ్డు చెప్పాడు.

1 ప్ర: ______________________________

2 ప్ర: ______________________________

3 ప్ర: ______________________________

4 ప్ర: ______________________________

5 ప్ర: ______________________________

**3. కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (10 మార్కులు)

"మనం రోజూ చూస్తున్న సూర్యబింబంలో కొన్ని విశిష్ట లక్షణాలు గోచరిస్తాయి. సూర్యుడు తాను నిర్విరామంగా దహనమవుతూ లోకానికి వెలుగునిస్తున్నాడు. సూర్యకాంతి సామాన్యమైనది కాదు. అది ప్రాణికోటికి జీవన రసం. అది లేకుండా ప్రాణులు బ్రతకజాలవు. అలాంటి వెలుగు నివ్వడానికి సూర్యబింబం ఆత్మాహుతి అవుతున్నది.

తాను చేసే పనిలో ఎన్నడూ విశ్రాంతి అనేది లేకుండా ఉండడం సూర్యుని రెండవ గుణం. నిజానికి వ్యక్తి ఆఫీసుకు పోకుండా సెలవు పెట్టడం చూస్తాం. కాని సూర్యుడు సెలవు పెట్టిన రోజు లేదు గదా! అంతేగాక సూర్యుడు ఆలస్యమనేది ఎరుగడు. ఎంత కర్తవ్య తత్పరత!

ఇంతటి ఘనకార్యాన్ని చేస్తూగూడా "నేను కొంత పనిచేస్తున్నా"ననే అహంకారం లేకపోవడం సూర్యుని గొప్ప గుణం.

1 ప్ర: ఈ పేరా ఎవరి గురించి తెలియజేస్తున్నది?

జ: ______________________________

2 ప్ర: సూర్యుని నుండి మనం ఏ లక్షణాలను నేర్చుకోవాలి?

జ: ______________________________

3 ప్ర: ప్రాణకోటి జీవన రసం ఏది?

జ: ______________________________

4 ప్ర: సూర్యుడు విశ్రాంతి తీసుకుంటే ఏమి జరుగుతుందో ఆలోచించి వ్రాయండి?

జ: ______________________________

5 ప్ర: సూర్యునిలా తనను తాను దహించుకుంటూ వెలుగునిచ్చేది ఏది? ఉదా॥ ఇవ్వండి.

జ: ______________________________

## II. రాయడం

**1. కింది ప్రశ్నలలో ఏవైనా 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (వ్యాసరూప ప్రశ్నలు)** 2 × 10=20 మార్కులు

(అ) వార్తాపత్రికల వల్ల కలిగే ప్రయోజనాలను మీ సొంత మాటల్లో రాయండి.

(ఆ) 'స్నేహబంధం' కథలోని పాత్రల స్వభావాన్ని తెలియజేయండి.

(ఇ) "మ్రోగిన గంటలు" గేయకథలోని భావాన్ని వివరించండి.

(ఈ) 'ఇతరులను విమర్శించడం, మనను మనం పొగడుకోవడం మంచిది కాదు' ఎందుకో రాయండి.

© SCERT not to be republished

**2. కింది లఘు ప్రశ్నలలో ఏవైనా 5 ప్రశ్నలకు 3 వాక్యాలలో సమాధానాలు రాయండి.** 5 × 2= 10 మార్కులు

(అ) ఎక్కువ భాషలు నేర్చుకోవడంవల్ల వ్యక్తికి కలిగే లాభమేమిటి?

(ఆ) ఇతరులకు బాధ కలిగించేలా పనులు చేయకూడదు? ఎందుకు?

(ఇ) మంచి వారితోనే స్నేహం చేయాలి? ఎందుకో మీ సొంతమాటల్లో రాయండి.

(ఈ) సామాజిక స్పృహ అంటే ఏమిటో తెలియజేయండి.

(ఉ) పూలను ఏయే సందర్భాలలో, ఏయే అవసరాలకు ఉపయోగిస్తారు?

(ఊ) సోమరితనం ఎందుకు పనికిరాదు?

## III. సృజనాత్మకత

**1. కింది వాటిలో ఏవైన రెండింటి గురించి రాయండి.** 2 × 10 = 20 మార్కులు

(అ) మీ పాఠశాలలోని ఓ జట్టు క్రీడా పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్నారు. వారిని ఉత్తేజ పరుస్తూ ఒక స్ఫూర్తిదాయక సందేశాన్ని రాయండి.

(ఆ) స్నేహం యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(ఇ) వృద్ధులకు చేయూత నివ్వడం, దాని అవసరాన్ని వివరిస్తూ, వృద్ధాశ్రమానికి విరాళాలు సేకరించడానికిగాను ఒక కరపత్రాన్ని రూపొందించండి.

## IV. పదజాలం / భాషాంశాలు

**1. కింది వాక్యాలను చదవండి. ప్రతి వాక్యంలోనూ ఒక పదానికి అదే అర్థం వచ్చే మరొక పదం ఉన్నది. ఆ పదాల కింద గీత గీయండి.** (5 మార్కులు)

(అ) వసంత కాలంలో కొత్త పరిమళాల పూమొగ్గల కోసం అన్వేషిస్తారు. వాటి వాసన పీలిస్తే చెప్పలేనంత ఆనందం కలుగుతుంది.

(ఆ) మామూలు మనుషులకు కళ్ళు రెండే, కానీ హెలెన్‌కు శరీరమంతటా స్పర్శరూప నేత్రాలున్నాయి.

(ఇ) సూర్యుడు మరీ వెలుగులు విరజిమ్ముతున్నాడు. ఇంతటి మిరుమిట్లుగొలిపే కాంతి భరించలేను.

(ఈ) మూర్ఖుడు హితము వినడు, చెడ్డవాడు ఇతరుల మంచి కోరడు.

(ఉ) గులాబీ సుమాలను దారంతో గుచ్చి ఆ పూలదండను దేవునికి సమర్పించారు.

**2. కింది పదాలను చదవండి, ఈ పదాలతో ఒకే వాక్యంలో రెండు పదాలు వచ్చేటట్లు రాయండి.** (5 మార్కులు)

ఊహలు, తేలిపోవచ్చు, మహాచిరాకు, పరుగెత్తాలని, పరవశిస్తూ, చరిత్రసాక్షి ప్రేరణ, వృథా

(అ) ______________________

(ఆ) ______________________

(ఇ) ______________________

(ఈ) ______________________

(ఉ) ______________________

© SCERT not to be republished

భాషాంశాలు

**1. కింది కవితల్లో ఏ అలంకారాలున్నాయో గుర్తించండి.** (10 మార్కులు)

(అ) భాగవతమున భక్తి ____________

(ఆ) 'గుండెలో శూలమ్ము గొంతులో శల్యమ్ము ____________

(ఇ) కాకి కోకిల కాదు కదా? ____________

(ఈ) లచ్చి పుచ్చకాయ తెచ్చి ఇచ్చింది. ____________

**2. కింది ప్రశ్నలను సూచించిన విధంగా రాయండి.**

(అ) అన్నదమ్ములు ఇద్దరు కలిసిమెలిసి ఉండేవారు. వారి మధ్య ఈర్ష్యాసూయలు లేవు. ఇద్దరూ కూరగాయలు అమ్ముకునేవారు.

ఇందులో ద్వంద్వ సమాస పదాలను గుర్తించి వాటి కింద గీత గీయండి.

(ఆ) ఈ కింది పదాలను విడదీసి సంధిపేరు రాయండి.

(i) శైలాగ్రం ________ + ________ ( )

(ii) అతడెక్కడ ________ + ________ ( )

(iii) ఆద్యంతం ________ + ________ ( )

(ఇ) కింది వాక్యాలలో గీతగీసినవి ఏ విభక్తులో తెలుపండి.

(i) ప్రపంచకప్ క్రికెట్‌లో భారత్ ఆరు వికట్ల<u>తో</u> కప్ గెలిచింది. ( )

(ii) గాంధీజీ <u>గురించి</u> నీకు తెలిసిన విషయాలు ఏమిటి? ( )

© SCERT not to be republished

## 9వ తరగతి - రాత పరీక్షకు సంబంధించి సామర్థ్యాల వారీగా నమూనా ప్రశ్నలు

### I. అవగాహన ప్రతిస్పందన

**1. కింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. (అపరిచిత పద్యం)**

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!

ప్రశ్నలు:–

అ) అంటూ ఉంటే అభివృద్ధి చెందేది ఏది?

ఆ) వేపాకు ఎప్పుడు తియ్యగా ఉంటుంది?

ఇ) లోకంలో పనులు దేనివల్ల సమకూరుతాయి?

ఈ) పై పద్యానికి శీర్షికను సూచించండి.

ఉ) ఈ పద్యం రాసిందెవరు?

**2. కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. (అపరిచిత గద్యం)**

కథానికకు కావలసిన మొట్టమొదటిది వస్తువు. వస్తువు లేకపోతే కథే లేదు. సరిగమపదనిసలు లేనట్లయితే సంగీతమే లేదు. రచయిత శిల్పి అయితే వస్తువు బండరాయి. లోకంలో బండరాళ్ళకి ఎలా కొరత లేదో వస్తువులకి కూడా కొరతలేదు. మనిషి జీవితం నిండా అవే. మనిషి జీవితమే ఒక గొలుసు. సంఘటనల గొలుసు. ఒక దానికి ఒకటి కలుపుకుంటూ ఎన్నెన్నో సంఘటనలు బ్రతుకంతా ఉంటాయి.

ప్రశ్నలు:–

అ) కథానికకు మొట్టమొదట కావలసినదేమిటి?

ఆ) లోకంలో కొరతలేని రెండు అంశాలు ఏవి?

ఇ) వస్తువు బండరాయి అయితే మరి రచయిత ఏమిటి?

ఈ) ఏమి లేకపోతే సంగీతమే లేదు?

ఉ) ఈ పేరాకు ఒక శీర్షికను సూచించండి.

**3. కింది పేరా చదవండి. ప్రశ్నలు రాయండి. (పరిచిత గద్యం)**

కాళోజీ నారాయణరావు 9 సెప్టెంబరు, 1914న వరంగల్ జిల్లా మడికొండలో జన్మించారు. అణా కథలు, కాళోజీ కథలు, తెలంగాణ ఉద్యమ కవితలు మొదలైనవి వీరి రచనలు. ఖలీల్‌జిబ్రాన్ "దప్రొఫెట్"ను జీవన గీతిగా తెలుగులోకి అనువదించారు. వీరి రచనల్లో "నా గొడవ" సుప్రసిద్ధం. వ్యావహారిక భాషను తన కవితను జీవభాషగా మార్చుకున్నాడు. 1992లో భారత ప్రభుత్వం "పద్మవిభూషణ్" అవార్డుతో వీరిని సత్కరించింది. వీరి జన్మదినోత్సవాన్ని మాండలిక భాషా దినోత్సవంగా జరుపుకుంటారు.

© SCERT not to be republished

ప్రశ్నలు:-

అ)

ఆ)

ఇ)

ఈ)

ఉ)

**4. కింది పద్యం చదవండి. ప్రశ్నలు రాయండి. (పరిచిత పద్యం)**

ఆచార్యున కెదిరింపకు
బ్రోచిన దొర నింద సేయఁ బోకుము కార్యా
లోచనము లొంటిఁ జేయకు
మాచారము విడువ బోకుమయ్య కుమారా!

ప్రశ్నలు:-

అ)

ఆ)

ఇ)

ఈ)

ఉ)

**5. కింది పద్యాన్ని చదవండి. ప్రతిపదార్థం రాయండి.**

ఆ దుర్యోధనుడంత మాత్రమును జేయంజాలడో కాని, పెం
పేదం గ్రూరత కోర్వరాదు సిరినాకేలందునే, గ్రాస వా
సోదైన్యంబులు వచ్చు నాయరయునీ చుట్టాల కుం, గావునన్
మోదంబందుట గల్గు, గౌరవులు నేముం బొంది శ్రీ విందినన్

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (1వ రకం ప్రశ్నలు - నమూనాలు)

**(అ) వ్యాసరూప ప్రశ్నలు:**

1. తెలుగు భాషను మనం ఏ విధంగా కాపాడుకోవాలో రాయండి.
2. రచయితల వల్ల సమాజానికి జరిగే మేలు ఏమిటి? ఉదాహరణ పూర్వకంగా వివరించండి.
3. "రైతే దేశానికి వెన్నెముక" అని అంటారు కదా! ఎలాగో మీ సొంతమాటల్లో వివరించండి.
4. స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించారు. సాధిస్తున్నారు. ఎలాగో మీ అభిప్రాయాన్ని రాయండి.
5. యుద్ధాలు ఎందుకు వస్తాయి? వాటి వల్ల లాభమా? నష్టమా? యుద్ధాలను ఎలా నివారించవచ్చు. వీటి గూర్చి సొంతంగా రాయండి.

© SCERT not to be republished

**(ఆ) లఘురూప ప్రశ్నలు: (2వ రకం ప్రశ్నలు – నమూనాలు)**

1. "ముందు నుయ్యి వెనుక గొయ్యి" అనే మాటను ఏ సందర్భంలో వాడతామో రాయండి.
2. కవిత్వం ఎలా ఉండాలో కాళోజీ చెప్పారు గదా! కవిత్వం ఎలా ఉండాలని నీవు అనుకుంటున్నావు?
3. అష్టాంగ ధర్మ ప్రవచనాలు ఏమిటి? ఇవి ఎవరు చెప్పారు?
4. విద్యార్థులకు ఉండవలసిన ముఖ్య లక్షణాలు ఏమిటి?
5. "వివేకం లేని విజ్ఞానం శూన్యం" – దీనిని సమర్థిస్తారా? ఎందుకు?

**(ఇ) సృజనాత్మకత (3వ రకం ప్రశ్నలు – నమూనాలు)**

1. నీవు చూసిన ఏదైనా ఒక నాట్యాన్ని (కూచిపూడి / భరతనాట్యం / బృందనాట్యం మొదలైన వాటిని గూర్చి) వర్ణిస్తూ వచనకవిత / గేయం / వర్ణనాత్మక పేరా రాయండి.
2. ప్రపంచ శాంతి ఆవశ్యకతను గూర్చి వ్యాసం రాయండి.
3. ఎలాంటి కష్టాలు వచ్చినా చలించక భగవంతుడినే నమ్మిన భక్తులు చాలామంది మన చరిత్రలో ఉన్నారు. అలాంటివారిలో ఏ ఒక్కరి గురించియైన ఒక కథ రాయండి.
4. ససేమిరా పాఠంలో పులి, ఎలుగుబంటి మధ్య జరిగిన సంభాషణను సంభాషణ రూపంలో రాయండి.
5. అబ్దుల్ కలాం గూర్చి మీ మిత్రునికి ఒక లేఖ రాయండి.

## III. భాషాంశాలు

**అ) పదజాలం : పదజాలానికి సంబంధించిన నమూనా ప్రశ్నలు**

**పదజాలానికి 2 భాగాలు ఉంటాయి.**

### మొదటి భాగం

**1. కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అర్థాలు రాసి మరో వాక్యంలో దాన్ని ప్రయోగించండి.**

అ) పుట్టలో నుండి భుజంగం బయటకు వచ్చింది.

ఆ) కష్టమైన పదాలకు కోశం చూసి అర్థం తెలుసుకుంటాను.

ఇ) రాములు దశరథుని ఆత్మజుడు.

ఈ) మల్లెపువ్వును ముక్కు దగ్గర పెట్టుకొని ఆఘ్రాణించాను.

ఉ) వినాయకుడు మాతంగ ముఖం కలిగినవాడు.

### రెండవ భాగం

**1. కింది వాటిని తెల్పండి.**

అ) మన జాతీయ పక్షి నెమలి. (పర్యాయపదాలు రాయండి.)

ఆ) రాకుమారుని చూచి పులి గాండ్రించింది. (పర్యాయపదాలు రాయండి.)

ఇ) ఆ గజం గజం కూడా జరగలేదు. (నానార్థాలు రాయండి.)

ఈ) దేవతల గురువు గూర్చి మా గురువుగారు చెప్పారు. (నానార్థాలు రాయండి.)

ఉ) ముత్యం బాగా మెరుస్తుంది. (వికృతి పదం రాయండి.)

ఊ) గురువు ఆజ్ఞను దిక్కరించకూడదు. (వికృతి పదం రాయండి.)

© SCERT not to be republished

(పదజాలంలో పర్యాయపదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి వికృతులు, సొంతవాక్యాలు, జాతీయాలు మొదలైనవి అడుగవచ్చు. ఇవేకాక పదజాలాభివృద్ధికి వచ్చే అన్ని అంశాలను అడుగవచ్చును.)

5 ప్రశ్నలు 5 అంశాలకు సంబంధించినవై ఉండాలి.

**ఆ) వ్యాకరణం - నమూనా ప్రశ్నలు**

**ఇందులో 2 భాగాలుంటాయి. ఒక్కొక్క భాగం 5 మార్కులకు ఉంటుంది.**

మొదటి భాగం

**1. కింది వాటిని తెల్పండి.**

అ) సదాచారం పాటించాలి. (విడదీయండి)

(లేదా)

సదాచారం - (సంధికార్యం రాయండి)

ఆ) ఎర్రనైన కలువ (సమాసం రాయండి)

(లేదా)

సమాసానికి ఉదాహరణ రాయండి.

(లేదా)

విగ్రహవాక్యం రాయండి.

ఇ) రామయ్య ప్రొద్దునే లేచాడు. రామయ్య ఊరికి బయలుదేరాడు. (సంశ్లిష్ట వాక్యంగా రాయండి.)

ఈ) అతడు తగిన సమయానికి రాలేదు. రైలు అందుకోలేక పోయాడు. (సంయుక్త వాక్యంగా రాయండి.)

ఉ) సదాశివగారిచేత సూక్తులు చెప్పబడ్డాయి. (కర్తరి వాక్యంగా రాయండి.)

రెండవ భాగం

**1. కింది వాటిని తెల్పండి.**

అ) శార్దూలము - (పద్య లక్షణాలు రాయండి)

ఆ) కింది పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంలోకి మార్చండి.

- తనకు ఆవేశము, కోపము ఎక్కువని అంబేద్కరు అన్నాడు.

ఇ) దృష్టాంతాలంకార లక్షణం రాయండి.

(ఇవి కాకుండా వ్యాకరణాంశాలలో, ఛందస్సులో గురులఘువులను గుర్తించి, గణవిభజన చేయుట, అలంకారం గుర్తించుట, క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలు రాయడం, ఛేదర్థక, శత్రర్థక, క్త్వార్థక వాక్యాలు మొదలైనవి అన్నీ అడుగవచ్చు.)

# సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం - తెలుగు

**విద్యార్థి పేరు :** ______________________ **తరగతి : 9వ తరగతి**

**క్రమసంఖ్య :** ______________________ **మార్కులు : 90**

## రాత పరీక్ష

## I. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)

**1. కింది పద్యాన్ని చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** (5 × 1 = 5)

కమలములు నీట బాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
తమ తమ నెలవులు దప్పిన
దమ మిత్రులే శత్రువులవుట తథ్యము సుమతీ!

ప్రశ్నలు:-

అ) కమలాలు నీటిని వదిలి పెడితే ఏమవుతాయి?

ఆ) ఎప్పుడు మిత్రులు కూడా శత్రువులవుతారు?

ఇ) తామరలకు మిత్రుడు ఎవరు?

ఈ) ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

ఉ) దీనిలోని మకుటం ఏది?

**2. కింది పేరా చదవండి. 5 ప్రశ్నలు తయారుచేయండి.** (5 మార్కులు)

1893వ సంవత్సరం, సెప్టెంబరు 11వ తేదీ సోమవారం నాడు విశ్వమత మహాసభలు మొదలైనాయి. కొలంబస్ హాల్ అనే పెద్ద భవనంలో అవి జరిగాయి. వివేకానంద స్వామి ఇతర వ్యక్తులతోపాటు వేదికపై ముందు వరుసలో కూర్చున్నారు. శ్రోతలు దాదాపు నాలుగు వేలమంది. వివేకానందస్వామి మాట్లాడడానికి సిద్ధపడి "నా అమెరికా దేశ సోదర సోదరీమణులారా" అని మొదలు పెట్టాడు. అంతే కరతాళధ్వనుల వర్షం కురిసింది.

ప్రశ్నలు:-

అ)

ఆ)

ఇ)

ఈ)

ఉ)

**3. కింది పద్యాన్ని చదవండి. ప్రతిపదార్థం రాయండి.** (10 మార్కులు)

మనమునఁబక్షపాతగతి మాదెస మానుము ధర్మనీతి వ
ర్తనముల రెండు దిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ
ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రానుచితంబు తొడి మె
ల్పునఁ బరుసందనంబునను భూపతులెల్ల నెఱుంగ నాడు మీ!

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (50 మార్కులు)

**1. వ్యాసరూప ప్రశ్నలు**

**అ) కింది ప్రశ్నలలో 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (2 × 10 = 20)

1. తెలుగు భాషను కాపాడుకోవాలంటే మనం ఏం చేయాలో రాయండి.
2. "రైతే దేశానికి వెన్నెముక" ఎలాగో సమర్థిస్తూ రాయండి.
3. స్త్రీలు సాధిస్తున్న అభివృద్ధి, ఇంకా ఏయే రంగాలలో వాళ్ళు అభివృద్ధి సాధించాలో సొంతమాటల్లో రాయండి.
4. యుద్ధాలు ఎందుకు వస్తాయి? వాటి వల్ల లాభమా? నష్టమా? యుద్ధాలను ఎట్లా నివారించవచ్చు? రాయండి.

**2. లఘురూప ప్రశ్నలు**

**ఆ) కింది ప్రశ్నలలో 5 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (5 × 2 = 10)

1. "ముందు నుయ్యి వెనుక గొయ్యి" అనే మాటను ఏ సందర్భంలో వాడతారో రాయండి.
2. కవిత్వం ఎలా ఉండాలో నీ మాటలలో రాయండి.
3. విద్యార్థులకు ఉండాల్సిన ముఖ్యలక్షణాలు ఏమిటి?
4. "వివేకంలేని విజ్ఞానం శూన్యం" - ఎలాగో రాయండి.
5. అష్టాంగ ధర్మ ప్రవచనాలు ఏమిటి? అవి ఎవరు చెప్పారు?
6. రచయిత వల్ల సమాజానికి ఎటువంటి మేలు జరుగుతుందో రాయండి.

**3. సృజనాత్మకత** (20 మార్కులు)

**(అ) కింది వానిలో 2 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** (2 × 10 = 20)

1. నీవు చూసిన ఏదైనా నాట్యం (కూచిపూడి / భరతనాట్యం / కోలాటం / దరువు మొదలగునవి) గూర్చి వర్ణిస్తూ వచన కవిత / గేయం / వర్ణనాత్మక పేరా రాయండి.
2. ప్రపంచ శాంతి ఆవశ్యకతను గూర్చి ఒక కరపత్రం తయారుచేయండి.
3. అబ్దుల్ కలాం గూర్చి మిత్రునికి లేఖ రాయండి.

## III. భాషాంశాలు (20 మార్కులు)

### <u>పదజాలం</u>

**1. కింది వాక్యాల్లో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.** (5 × 1 = 5)

అ) విహారయాత్రకు వెళ్దామనగానే నాకెంతో <u>మోదం</u> కలిగింది.

ఆ) వినాయకుని తండ్రి <u>ధూర్జటి.</u>

ఇ) <u>హాలికుడు</u> కష్టపడి పొలం దున్నుతాడు.

ఈ) నేను పరుగెత్తి పరుగెత్తి <u>డస్సి</u> పోయాను.

ఉ) రామచిలుక చక్కని <u>పులుగు.</u>

**2. కింది వాటిని తెల్పండి.** (5 × 1 = 5)

అ) సర్వేంద్రియానాం <u>నయనం</u> ప్రధానమంటారు. (పర్యాయపదాలు రాయండి.)

ఆ) నాకు <u>ఆశ</u> లేదు. ఆ పరమాత్ముడే <u>ఆశ.</u> (నానార్థాలు రాయండి.)

© SCERT not to be republished

ఇ) <u>అంబుజనాభుడు</u> దశావతారాలు ఎత్తాడు. (వ్యుత్పత్త్యర్థం తెల్పండి.)

ఈ) నీవు చేయదలచిన <u>కర్జము</u> వెంటనే చేయి. (ప్రకృతి రాయండి.)

ఉ) <u>సముద్రం</u> అలలతో ఉప్పొంగుతుంది. (వికృతి పదం రాయండి.)

## <u>వ్యాకరణాంశాలు</u>

**1. కింది వాటిని తెల్పండి.** (5 × 1 = 5)

అ) <u>రవీంద్రుడు</u> గొప్పకవి (విడదీయుము)

ఆ) విజ్ఞానము కొరకు యాత్ర. (సమాసం చేయుము)

ఇ) శారద బాగా చదివింది. శారద పరీక్ష రాసింది. (సంశ్లిష్ట వాక్యం రాయండి.)

ఈ) విమల పాడగలదు. నాట్యం చేయబడింది. (సంయుక్తవాక్యం రాయండి.)

ఉ) సాంబయ్య చేత వస్త్రం నేయబడింది. (కర్తరివాక్యం రాయండి.)

**2. కింది వాటిని తెల్పండి.** (5 మార్కులు)

అ) "ఉత్ప్రేక్ష" అలంకార లక్షణాన్ని తెల్పుము. (1 మార్కు)

ఆ) "నేను ఏ ప్రయోజనం కోసం ఎవరినీ మోసం చేయలేదు" అని శ్రీధర్ అన్నాడు. (2 మార్కులు)
(పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.)

ఇ) "చంపకమాల" – పద్య లక్షణాలను రాయండి. (2 మార్కులు)

© SCERT not to be republished